TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 164 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.08.01.2026 పేజీలు : 8, వెలరూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మిషన్ భగీరథ "స్పెషల్ డ్రైవ్"



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రానున్న వేసవిలో మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కసరత్తు మొదలు పెట్టింది. గతేడాది పకడ్బందీ ప్రణాళికతో రాష్ట్రంలో తాగునీటి సమస్యలు రాకుండా నియంత్రించిన సర్కార్ ఈ ఏడాది కూడా గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు మండల స్థాయి బందాలతో సమగ్ర కార్యాచరణ ప్రణా ళికను మిషన్ భగీరథ అధికారులు రూపొందించారు. జలాశయాల నీటి మట్టాలను ప్రతిరోజూ పర్యవేక్షంచడం, ప్రభుత్వం నిర్ణయించిన కనీస డ్రా డౌన్ లెవల్స్‌ను పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన, నిరంతర తాగు నీటి సరఫరా అందించే దిశగా ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన చర్యలు చేపడుతోంది. బల్క్ నీటి సరఫరాకు ఆటంకాలు కలగకుండా పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నీటి శుద్ధి కేంద్రాల్లో అవసర మైన గ్యాస్ క్లోరిన్, లిక్విడ్ క్లోరిన్, పాలీ అల్యూమినియం క్లోరైడ్ వంటి రసాయ నాలను మూడు నెలలకు సరిపడా ముందుగానే సమకూర్చుకుంటున్నారు. ప్రతి రోజూ నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి సరఫరా కొనసాగిస్తున్నారు. గ్రిడ్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సంద ర్భంలో తాగునీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులు, చేతి పంపులు, సింగిల్ ఫేజ్ మోటార్లు, బావులు పూర్తిస్థాయిలో వినియోగించేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అవసరమైన చోట మర మ్మతులు పూర్తి చేసి వాటిని అందు బాటు లోకి తెస్తున్నారు. ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల్లో ప్రతి రోజూ మంచి నీటి సరఫరా వివరాలను వాట్సప్ ద్వారా తెలియజేయనున్నారు. నీటి సరఫరా, చేప ట్టాల్సిన చర్యలకు సంబందించి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఏలాంటి సమ స్యలు రాకుండా జాగ్రత్తలు తీసు కుంటారు.

రోజు వారీ సమీక్ష

మంచి నీటి బల్క్ సరఫరాపై మండల స్థాయిలో రోజువారీగా పర్యవేక్షంచనున్నారు. ఉదయం 9.30 గంటలకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సమస్యలు తలెత్తిన గ్రామాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించేందుకు మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టారు. తాగునీటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. అలాగే 24/7 టోల్ ఫ్రీ నెంబర్ 1916 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రజలకు వేసవిలోనూ ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్దం చేశారు.

మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

పైప్ లైన్లు లేని గ్రామాలు, నల్లా కనెక్షన్లు లేని ఇండ్లకు తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసు కుంటున్నారు. కోయగూడేలు, చెంచు పెంటలు, తండాలు, ఇతర మారుమూల ప్రాంత గ్రామాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయను న్నారు. జిల్లా కేంద్రంలో డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేసి తాగునీటి వనరులు, సరఫరాను పర్యవేక్షంచనున్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినప్పుడు పరిష్క రించేందుకు ప్రత్యా మ్నాయ ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారు. అవర మైన చోట ట్యాంకర్లను సైతం అందుబాటులోకి తేనున్నారు.

## 13నుంచి ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌ను ఈ నెల 13 నుంచి 15 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. సెలబ్రిటీ దిస్కై పేరుతో సంక్రాంతి సెలబ్రేషన్స్ జరుగుతాయని చెప్పారు. డ్రోన్ డే సందర్భంగా ఈ నెల 13, 14 తేదీల్లో డ్రోన్ ఫెస్టివల్, 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని వెలికితీయడంలో భాగమే పతంగుల పండుగ అని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామనీ, దీనికి 19 దేశాలకు నుంచి 40 మంది అతిథులు.. 15 రాష్ట్రాల నుంచి టూరిస్ట్‌లు రానున్నారని చెప్పారు. టూరిజాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రయివేట్ పెట్టబుడులను ఆకర్షించాల్సిందేనన్నారు. పర్యాటక రంగంలో నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. అందుకే ఆ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి సంపదను ప్రజలకు దగ్గరగా చేస్తున్నామని వివరించారు. ప్రకృతి అందాలను కొత్తగా సృష్టించలేమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గొప్పగొప్ప కట్టడాలను పర్యాటకులకు తెలియజేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో చాలా దేశాలు టూరిజంపై ఆధారపడ్డాయని గుర్తు చేశారు. పెట్టుబడులను ఆకర్షించి పలు ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

## లాభమా..నష్టమా!




హైదరాబాద్ : తెలంగాణలో కొత్తగా రాజకీయ పార్టీ ఆవిర్భవించబోతుందన్న కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశ మవుతున్నాయి. ఆమె పార్టీని స్థాపించడం వల్ల రాష్ట్రంలో ఏ పార్టీకి లాభం కలుగుతుంది?, ఏ పార్టీకి నష్టం కలుగుతుందనే విషయాలపై విశ్లేషణలు జరుగుతున్నాయి. అధికార కాంగ్రెస్‌కు మేలు కలుగుతుందా? బీజేపీకి ప్రయోజనం కలుగుతుందా? అన్నది కీలక అంశంగా మారింది. ఆమె కేసీఆర్ కూతురుగా, బీఆర్ఎస్ ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి, ఆ పార్టీకి రాజీనామా చేయడంతోపాటు గులాబీ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.

బీఆర్ఎస్‌లో ఆమె సుదీర్ఘకాలంగా పనిచేయడంతో ఆ పార్టీ ముఖ్యనాయకుల నుంచి కార్యకర్తల వరకు సంబంధాలున్నాయి. దీంతో ఆ పార్టీ ఓటు బ్యాంకు చెదిరిపోయే ప్రమాదముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీంతో గులాబీ పార్టీలో చర్చ మొదలైంది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నది. కవిత పార్టీని స్థాపిస్తే పార్టీ కార్యకర్తలు ఆమె వైపు చూస్తారనే అభిప్రాయం వినిపిస్తున్నది. ప్రస్తుతం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు లేకపోవడంతో బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం ఉండబోదని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నా.. ఇంకోవైపు ఆమె వల్ల బీఆర్ఎస్‌కు నష్టమేనని అంతర్మథనం చెందుతున్నారు. కానీ బయటకు మాత్రం ఆమె గురించి పట్టించుకోనట్టు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆమెకు బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని మహిళా నేతలు ప్రశ్నిస్తున్నారు.

కవిత ఎవరు వదిలిన బాణం

కల్వకుంట్ల కవిత ఎవరు వదిలిన బాణం అనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతున్నది. కాంగ్రెస్ వదిలిన బాణమా?, బీజేపీ వదిలిన బాణమా?అన్నది హాట్‌టాపిక్ గా మారింది.ఆమెను వెనుక ఉండి నడిపిస్తున్నది ఎవరన్న ప్రశ్న తలెత్తున్నది. రాజకీయ పార్టీని నడపడమంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన అంశం. పార్టీ నిర్వహణ, ఇతర ఖర్చులకు సంబంధించిన డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్నది ప్రశ్నార్థకంగా ఉన్నది. కవిత పార్టీ పెడితే బీజేపీ మద్దతు ఇస్తుందా? కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?అన్న తేలాలి. మరోవైపు ఆమె కొత్త పార్టీని స్థాపించకుండా కాంగ్రెస్‌లో చేరతారనే చర్చ కూడా జరుగుతున్నది.

ఇంకోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఆమె విమర్శించడం లేదు. బీఆర్ఎస్ టార్గెట్‌గానే ఆమె వ్యవహరిస్తున్నారు. ఇంకోవైపు పదేండ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఆమె పదవులను అనుభవించారు. 2014 నుంచి 2019 వరకు నిజామాబాద్ ఎంపీగా పనిచేశారు. ఎంపీగా ఓడిపోయిన వెంటనే 2020 నుంచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు పదవులను అనుభవించి ప్రతిపక్షంలో ఉన్నపుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి విమర్శలు చేయడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంకోవైపు పార్టీ అధికారంలో ఉన్నపుడు తప్పుడు నిర్ణయాలు, అవినీతిపై ప్రశ్నించకుండా ఇప్పుడు వాటిని ప్రస్తావిస్తే వాటికి విశ్వసనీయత ఎలా వస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు.

సమస్యలపై బీఆర్ఎస్ ఫోకస్

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తరఫున సుమారు నాలుగు వేల మందికిపైగా సర్పంచ్‌లుగా గెలిచారని ఆ పార్టీ చెప్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అధికార కాంగ్రెస్‌పై వ్యతిరేకతతో ఉన్నారనీ, అందుకే ఎక్కువ సీట్లలో గెలవలేకపోయిందని వారు అంటున్నారు. ఇదే ఊపుతో మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్తున్నారు. కాగా ఎన్నికలతోపాటు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ దృష్టిసారించింది. ముఖ్యంగా కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై ప్రజాపోరాటం చేయాలని నిర్ణయించింది.

పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో సంక్రాంతి తర్వాత బహిరంగసభలను నిర్వహించనుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా హాజరయ్యే అవకాశమున్నది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమల్లో వైఫల్యంపైనా ప్రశ్నించనుంది. యూరియా కొరత వల్ల రైతులు పడే ఇబ్బందులపైనా ఫోకస్ చేయనుంది. ప్రజల్లో ఉండి వారి సమస్యలపై పనిచేస్తే పార్టీ చెదిరిపోకుండా ఇతర పార్టీలవైపు చూడకుండా ఉండేలా పనికొస్తుందని భావిస్తున్నారు.

## మాటలు తప్ప చేతల్లేవ్



ఖమ్మం :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రాజెక్టులు కట్టలేని దద్దమ్మ ప్రభుత్వం నడుస్తున్నదని, పైనున్న పెద్దలకు నెలకు రూ.100 కోట్లు ఇక్కడి నాయకులు కప్పం కడితేనే పదవులు భద్రమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటినా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రు లున్నా యూరియా దొరకని దుస్థితి నెలకున్నదని అన్నారు. బుధవారం ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన నూతన సర్పంచుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఓటమికి రంగం సిద్ధమైందని, క్వార్టర్ ఫైనలైన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలే వచ్చాయని, సెమీ ఫైనలైన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మంచి ఫలితాలే వస్తాయని, ఫైనల్లో మాత్రం ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఏడు నుంచి ఎనిమిది స్థానాలు గెలుచుకొని మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని సీఎం దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ మధ్య పార్లమెంట్ లో ఓ బీజేపీ ఎంపీ కేసీఆర్ ఎంత అప్పు చేశాడని పార్లమెంట్ వేదికగా అడిగారని.. కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి అంటే 2014 నాటికి రూ.72 వేల కోట్లు అని, పదవి దిగిపోయేనాటికి అంటే 2023 నాటికి రూ.3.50 లక్షల కోట్లని కేంద్రమే సమాధానం ఇచ్చిందన్నారు. పార్లమెంట్ సాక్షగా వాస్తవం బయటపడిందన్నారు. సంక్షమం, అభివృద్ధి పథకాల కోసం, తెలంగాణ భవిష్యత్ కోసమే కేసీఆర్ పెట్టుబడి పెట్టారని తెలిపారు.

మా నాన్ననంటే ఊరుకుంటానా..

'తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి నానా మాటలు అంటుంటే.. కొడుకుగా రగిలిపోతున్నా. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చవయ్యా అంటే.. నీ లాగులో తొండలు దూరుస్తా.. నీ గుడ్లు పీకి గోలీలాడుతా.. నీ పేగులు తీసి మెడకేసుకుంటా" అంటున్నాడని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆంధ్రాలోని గుంటూరులో చదువుకుంటే తప్పు అన్నాడని, కానీ రేవంత్‌రెడ్డి తన అల్లున్ని అక్కడి నుంచే తెచ్చుకున్నాడు కదా ఇదెక్కడి నీతి అని ప్రశ్నించాడు.

రాజ్యాంగం ప్రకారం నిధులు..

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నిధులన్నీ పంచాయతీలకు వస్తాయని, బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచులు ఎక్కడా రాజీ పడొద్దని కేటీఆర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో నిధులు ఇవ్వబోమని కాంగ్రెస్ నాయకులు, మంత్రులు బెదిరించినా భయపడొద్దని చెప్పారు.

గ్యారంటీ కార్డు ఎక్కడ పెట్టుకోవాలి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గ్యారంటీ కార్డులను భద్రంగా పెట్టుకోవాలని, వంద రోజుల్లోనే ఇందులో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. రెండేండ్లయినా హామీలు అమలు కాలేదు కదా.. ఇప్పుడు ఈ కార్డుల ఎక్కడ పెట్టుకోవాలో భట్టి విక్రమార్కే చెప్పాలని ఎద్దేవా చేశారు.

కాబోయే ముఖ్యమంత్రి కేటీఆరే.. : పువ్వాడ అజయ్ కుమార్

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారని, ఆ తర్వాత కేటీఆరే తప్పకుండా ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా జిల్లాకు చేసింది ఏమీ లేదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులు తన అభ్యర్థులను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, మంత్రి పదవులు శాశ్వతం కాదని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మెన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మెన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మెన్లు దిండిగల రాజేందర్, ఖమర్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ.. ఎక్కడికక్కడే..

గోదావరి జలాల మీద పూర్తి హక్కు ఖమ్మం జిల్లాకు దక్కాలని, 7.5 లక్షల ఎకరాలకు సాగునీరందించే విధంగా సీతారామ సాగర్‌ను కేసీఆర్ ప్రభుత్వంలో డిజైన్ చేసి, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే 90 శాతం పనులు పూర్తి చేశామని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా పనులు ఇంకా అక్కడే ఉన్నాయని విమర్శించారు. కమీషన్ల కోసం మాత్రమే ఇక్కడి మంత్రులు పనిచేస్తున్నారని అన్నారు. షాపుల్లో యూరియా లేకపోతే యాప్‌లలో ఎక్కడి నుంచి వస్తుందని సెటైర్ వేశారు. ఇప్పుడు ఆ యాప్ కూడా పనిచేయకపోవడంతో మరో కొత్త నాటకానికి తెరదీసి యూరియా కార్డు పేరిట మోసం చేస్తున్నారన్నారు. కేసీఆర్ పదేండ్లపాటు పనిచేసిన సమయంలో ఏ యాప్, కార్డు అవసరం పడలేదన్నారు.

## ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కీలక బాధ్యతలు




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ ఫైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.

# వికేంద్రీకృత ప్రజావాణిని మరింత బలోపేతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశం హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లాలో అమలవుతున్న వికేంద్రీకృత ప్రజావాణి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల జిల్లా స్థాయి అధికారులు, రిసోర్స్ పర్సన్లు, పౌర సమాజ సభ్యులతో కలిసి గత సంవత్సరంలో సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షంచారు. వికేంద్రీకృత ప్రజావాణిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, జవాబుదారీతనం పెంచేందుకు, పౌరులకు మరింత చేరువ కావడానికి అవసరమైన మార్పులపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. భవిష్యత్తులో కలెక్టరేట్ ప్రజావాణి, మండల ప్రజావాణి, వికేంద్రీకృత ప్రజావాణి ప్రక్రియలను ఏకీకృతం చేయాలని, అలాగే మండల ప్రజావాణి ప్రక్రియను డిజిటలైజ్ చేసి వ్యవస్థీకరించాలని నిర్ణయించారు పెన్షన్లు, గృహజ్యోతి, భూమి వారసత్వం,ఫావీ కిసాన్ వంటి రాష్ట్ర స్థాయి మార్గదర్శకాలు ఉన్న ఫిర్యాదులను ఇకపై ప్రతి సోమవారం నిర్వహించే మండల ప్రజావాణిలో దాఖలు చేయవచ్చని, దరఖాస్తు చేసిన పౌరులకు వినతి పత్రం పొందే హక్కు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కొత్త ప్రజావాణి విధానం జనవరి 19 నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రానికి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగానికి నమూనాగా ఆదిలాబాద్ జిల్లా నిలవాలంటే ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సమావేశం మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# ముని్సపల్ ఓటరు జాబితాపై అభ్యంతరాలను గడువులోగా పరిష్కరించాలి : రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ నెల 12న వార్డుల వారీగా ఫోటో ఎలక్ట్రోల్ ఓటరు జాబితాలను ప్రచురించడంతో పాటు, 13న డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. అలాగే 16న తుది పోలింగ్ కేంద్రాల జాబితాతో పాటు, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాలను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన మూడో సప్లిమెంటరీ ఓటరు జాబితాను నవంబర్ 15న విడుదల చేసినట్లు తెలిపారు. దాని ఆధారంగా జనవరి 1న పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు కమిషనర్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రెవెన్యూ శాఖ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యలు, వివిధ సంక్షమ పథకాలతో సంబంధం ఉన్న వినతులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా భూభారతి కింద 60 రోజులకు మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సదాబైనామా దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు ఆత్మహత్యలు, పిడుగుపాటు మరణాలు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నివేదికలను త్వరగా పూర్తిచేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న కుల ధృవీకరణ పత్రాల జారీ, బాధితుల బ్యాంక్ ఖాతాల వివరాలసేకరణ వంటి అంశాలనువేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మాట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ,ఆర్డీఓస్రవంతి,సర్వేల్యాండ్ సహాయ సంచాలకులు ప్రభాకర్, వివిధ మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలీ......

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.......

నిర్మల్ జిల్లా జనవరి 7 అమృత్ తెలంగాణ బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ, పివిటిజి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలని అన్నారు. అవసరమైతే రెవెన్యూ,



అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

అటవీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్వోఎఫ్ఆర్ సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎడి సర్వే ఒ ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, రెవెన్యూ, ఇంజనీరింగ్,విద్యుత్ శాఖల అధికారులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అష్ట గ్రామ సమస్యలను పరిష్కరించాలి

## అధికారుల దృష్టికి తీసుకెళ్లి విన్నవిస్తున్న గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్



అష్ట గ్రామ కాలనీవాసుల రేషన్ సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన సర్పంచ్



ముధోల్ ఎంపీఓ గా నూతన బాధ్యతలు చేపట్టి అష్ట గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన కు వచ్చిన చంద్రశేఖర్, ను ఘనంగా సన్మానిస్తున్న సర్పంచ్ రావుల శ్రీనివాస్



కాలానికి బస్సు నడపాలని భైంసా డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 7 అమృత్ తెలంగాణ : ముధోల్ మండలంలోని అష్టా గ్రామంలోని సమస్యలను పరిష్కరించేలా స్థానిక సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ప్రతి సమస్యను పర్యవేక్షస్తూ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నారు. గ్రామంలోని కాలనీలో గత 30 సంవత్సరాలుగా బస్సు వెళ్లక అక్కడున్న వృద్ధులు స్థానిక బస్టాండ్ వద్ద వచ్చి బస్సెక్కాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని కాలనీకి బస్సు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని బుధవారం భైంసా డీఎంకు వినతి ప త్రంలిఅందించిన సర్పంచ్ ...... గ్రామపంచాయతీ తీర్మానంతో వినతి పత్రం అందించడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించి ప్రజల అభీష్టం మేరకు కాలనీకి బస్సు వచ్చేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది తాసిల్దార్‌లిశ్రీలతకు .

**వినతిపత్రం అందించిన సర్పంచ్ ....**

కాలనీలో సుమారు 120 కుటుంబాలకు రేషన్ బియ్యం తీసుకోవాలంటే కాలనీ నుండి గ్రామంలోని రేషన్ దుకాణానికి సుమారు రెండు కిలోమీటర్ల నడవాల్సిన పరిస్థితి ఉందని దూరం ఉండడంతో అక్కడున్న కుటుంబలు వారికి రేషన్ సరుకులు అందేలా చూడాలని గ్రామ పంచాయతీ తీర్మానంతో మండల తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం ఇవ్వడం తో.స్థానిక తహసీల్దార్ స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కాలనీలో రేషన్ సరుకులు అందించేలా డీలర్లకు ఆదేశాలు ఇస్తామని సర్పంచ్ కు హామీ ఇచ్చారు.........

**విద్యుత్ శాఖ అధికారులకు విన్నపం......**

అష్ట గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉండడం ప్రమాదభరితంగా ఉన్నందున వెంటనే వాటిని పైన నెలకొల్పాలని గ్రామ పంచాయతీ తీర్మానంతో విద్యుత్ సిబ్బందికి తెలిపారు.ప్రజాభీష్టం మేరకు సర్పంచ్ తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.వాటితో పాటు గ్రామంలోని స్ట్రీట్ లైన్ లలో విద్యుత్ సరఫరాపై ఎక్కడ కంట్రోలింగ్ లేకపోవడతో వస్తున్న అధిక విద్యుత్ బిల్లలతో గ్రామ పంచాయతీ ఆదాయానికి నష్టం జరుగుతోంది.అందుకుగాను గ్రామంలోని ప్రతి వీధిలో గల స్ట్రీట్ లైన్ పై కంట్రోలింగ్ బోర్డులు ఏర్పాటు చేసినట్లయితే గ్రామ పంచాయతీ విద్యుత్ ఛార్జీలు తగినంతగా వస్తాయి దీంతో గ్రామ పంచాయతీ ఆదాయాన్ని కాపాడుకుని గ్రామంలోని ఇతర సమస్యల పరిష్కారానికి ఉపయోగపడేలా ఉంటుందని తెలిపారు. వీటితో పాటు గ్రామంలోని 3 వ వార్డులో స్ట్రీట్ లైన్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానంతో కోరడం జరిగింది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి తమ గ్రామ ప్రజల కోరిక మేరకే ప్రతి సమస్యలను ఉన్నతాధికారులు త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు

**నూతన పదవి బాధ్యతలు చేపట్టిన ముధోల్ మండల ఎంపీఓ చంద్రశేఖర్**

గ్రామంలో పర్యటించి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించడంతో పాటు స్థానిక అంగన్వాడీ సెంటర్ ను సైతం పరిశీలించి స్థానిక టీచర్ అయిన అనితను చిన్నారులకు,గర్భిణీలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అందించాలని ఆదేశించారు.గ్రామ పర్యటనకు వచ్చిన ఎంపీఓ ను సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్,పంచాయతీ సెక్రెటరీ గంగాధర్ గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ కాంగ్రెస్ నాయకులు లోలం మురళి, మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా జనవరి 7 అమృత్ తెలంగాణ నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలను కోరారు. ఈ నెల 19 తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల నిర్వహణ కోసం ప్రజలు, తాము కేటాయించిన క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించి, తమ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు, సూచనలు అందించాలని తెలిపారు. ప్రజల సూచనల ద్వారా నిర్మల్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని కలెక్టర్ తెలిపారు.




క్యూఆర్ కోడ్ను ఉపయోగించి మీ యొక్క అమూల్యమైన స్థలాలు ఇవ్వాలి

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హంగర్ సర్వీస్ వీక్ లో భాగంగా బుధవారం న్యూట్రీషియన్ ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు పాలు, పండ్లు కూరగాయలు, గుడ్లు నిత్యం తీసుకోవడంతో పాటు,మంచినీరు సరిపడా తాగాలని సూచించారు. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు. తీసుకున్న ఆహారం శక్తిని ఇవ్వడంతో పాటు బుద్ధుని పెంచి రోగాల బారి నుంచి కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మ, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబులింగారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్,ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు,లయన్స్ క్లబ్ సభ్యులు కడారి మల్లికార్జున్, మంగదుడ్ల శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తా
పాఠశాలలో చదివే అందరూ నా బిడ్డలే - ఏ సమస్య ఉన్న అండగా ఉంటా
బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్





సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



పాల్గొన్న విద్యార్థులు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నెరడిగొండ మండలంలోని కుంటాల గ్రామంలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంజూరు అయిన రూ. 10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థిని మాట్లాడుతూ.. మా పాఠశాలకు అడిగిన వెంటనే సౌకర్యాలు ఎమ్మెల్యే కల్పించారని, ప్రోగ్రాంలకు స్టేజ్ లేదని కోరితే తక్షణమే స్టేజి నిర్మించారని, కోతుల బెడద ఎక్కువ ఉందని కోరితే తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రతీ పాఠశాలలో చదివే బిడ్డలు నా బిడ్డలే అని, పాఠశాలలో ఉన్న సమస్యలు అన్నీ తీర్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబారావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంకులు అందించే పథకాలు , రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్



రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో మాట్లాడుతున్న జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్



: రైతు ఉత్పత్తి దారుల సంఘం నాయకుడు మాట్లాడుతున్న దృశ్యం

నిర్మల్ జిల్లా జనవరి 7 అమృత్ తెలంగాణ బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘంతో, బ్యాంకు, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి సహకారం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులకు వెళ్లి తమకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక సంబంధ పథకాలు, రాయితీ పథకాలు, ఇతర పథకాల గురించి వివరాలు అడగాలన్నారు. బ్యాంక్ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, టిజిబి ప్రాంతీయ మేనేజరు నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, టిజిబి మేనేజర్ విలాస్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుల నందు శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి

నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా పర్యవేక్షంచాలి.
ప్రతి ఒక్క కేసు పై సీజ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి.
ప్రతి కేసులో కోర్టు నందు ట్రయల్ ప్రారంభం అయ్యే విధంగా కృషి చేయాలి.
కోర్టు కు సమర్పించే షూరిటీలపై పర్యవేక్షణ ఉండాలి
కోర్టుకు హాజరు కానీ నిందితులకు వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు వచ్చే విధంగా చేయాలి.
జిల్లా స్థాయి కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బుధ వారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులు తప్పించుకోవడానికి లేకుండా చూడాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై ఎన్ బి డబ్ల్యూ లను తీసుకొని తగు చర్యలను చేపట్టాలన్నారు. కోర్టుకు సమర్పించే షూరిటీలలో నకిలీవి ఉండేలా ఉంటే, డబ్బులకు అమ్ముడుపోయేలా ఉండే వాటిపై సరైన పర్యవేక్షణ ఉండాలి. ప్రతి వారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షణ్ణంగా పర్యవేక్షంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారిగా జరుగుతున్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడుతూ ఉన్న సందర్భంలో సమాజం సన్మార్గం వైపు ప్రయాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో నేరాల శాతంతో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నేరస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారం సక్రమంగా విధులు నిర్వహించినప్పుడు, నేరస్తులకు శిక్షలు పడి నేరాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛార్జ్ షీట్ దాఖలు చేసే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సమర్పించాలి. లోక్ అదాలత్ నందు రాజీ పడే కేసులను కోర్టు ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, అడ్మిన్ ఏఎస్పి పి మౌనిక ఐపిఎస్, అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై శ్రీకాంత్

శ్రీరంగాపూర్ :అమృత్ తెలంగాణ: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని జౌళి గ్రామంలో వివిధ అంశాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ .. సైబర్ క్రైమ్ పట్ల అందరూ అవగాహన కల్గి ఉండాల ఎవరికి కూడా ఓటీపీ ,పాస్వర్డులు తెలుపరాదని,మన ఫోన్ కి వచ్చే అనుమానిత లింకులు, మెసేజ్ లు ఓపెన్ చేయకూడదు అని సూచించారు. సైబర్ నేరానికి గురైనపుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. అలాగే రోడ్డు భద్రత అందరి బాధ్యత తాగి ఎవ్వరు వాహనాలు నడపరాదని అన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రణీత్ రెడ్డి, లింగరం, శ్రీలత, అనసూయ స్థానిక సర్పంచ్ కొమ్ము సురేందర్ ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకార్ ఆశ హాస్పిటల్ నిరుపేదలకు ఆశా కిరణం......

హైదరాబాద్ కూకట్పల్లి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోండి
జిల్లా ప్రజలకు సూచించిన కలెక్టర్ అభిలాష అభినవ్......




ఆకార్ ఆశ హాస్పిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా జనవరి 7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రజలు ఆకార్ ఆశా హాస్పిటల్ (కూకట్పల్లి, హైదరాబాద్) ద్వారా అందిస్తున్న ఉచిత పునర్నిర్మాణ శస్త్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లో ఆకార్ ఆశా హాస్పిటల్‌కు చెందిన వైద్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి, తమ హాస్పిటల్‌లో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలియజేశారు. అనంతరం ఉచిత శస్త్ర చికిత్సలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆకార్ ఆశా హాస్పిటల్ వారు పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా నిర్వహించడంతో పాటు, చికిత్స పొందే వారికి ఉచిత భోజనం, ఉచిత వసతి సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన బాధితులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ సౌమ్య, ఆకార్ ఆశా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ లిఖిత గుప్తా, డాక్టర్ శాలిని, డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.




హాస్పిటల్ లోగో

# పిప్రి గ్రామ సర్పంచ్ యెల్ల క్రిష్ణ కాంత్ ఆహ్వానం పిప్రి గ్రామ పంచాయతీని సందర్శించిన ఆడే గజేందర్



ఆడే గజేందర్ ను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామ పంచాయతీని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేడు సందర్శించారు బజార్ హత్నూర్ మండల పర్యటనలో భాగంగా పిప్రి గ్రామ సర్పంచ్ యెల్ల క్రిష్ణ కాంత్ఆహ్వానం మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, కొనసాగుతున్న ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులతో ఆడే గజేందర్ గారు చర్చించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిప్రి గ్రామ సర్పంచ్ యెల్ల క్రిష్ణ కాంత్ ఆడే గజేందర్ ని శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కె పాండురంగ్,నందు కుమార్,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,పాక్స్ మాజీ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్,బొమ్మెత నర్సయ్య,సురేష్,గణేష్ జాదవ్, సూర్యవంశీ పండురంగ్,రాములు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం,రాం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు

# అండర్-17 కబడ్డీ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బాసర మండలం కిర్గుల్ (బి), గ్రామానికి చెందిన, దిలావర్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముత్యాల మనో రంజని అండర్ - 17 కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవగా, ఎస్పీ విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షంచారు కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమవుతుందని విద్యార్థినికి ప్రోత్సాహం అందించారు.విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం ద్వారా సమాజానికి మంచి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి : జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో ఎస్ ఐ గణేష్




సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నర్సాపూర్ జి ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఎస్ ఐ గణేష్,తన సిబ్బందితో సైబర్ క్రైమ్ మీద అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగినది.ఇందులో ముఖ్యంగా గుర్తు తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్ మరియు ఆర్టిఏ చాలన్స్ వంటివి వస్తే ఓపెన్ చేయవద్దని మరియు ట్రాఫిక్ రూల్స్ పైపాఠశాలవిద్యార్థులకుఅవగాహన చేయడం జరిగినది. ఇట్టి అవగాహన సదస్సులో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది మహేందర్, వినీత, జయంతి పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారి దేవాలయములో కుంకుమ అర్చన.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 07: మెట్పల్లి లో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్ మాసం పురస్కరించుకొని ఈ రోజున ఉదయం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవానాథ జీయర్ స్వామి వారి చేతుల మీదుగ కుంకుమార్చన పూజలు మహిళలతో ఘనంగా జరిగింది .కుంకుమార్చన అనంతరం స్వామి వారి అనుగ్రహ అనంతరం స్వామివారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధతో దయభక్తితో ఉండాలని ప్రతి కుటుంబంలో పిల్లలకు భక్తి భావం నేర్పాలని ప్రతి కుటుంబము వారంలో రెండు మూడు సార్లు ఆలయాలు సందర్శించాలని అప్పుడే పిల్లలకు దైవభక్తి పెరుగుతుందని ఆధ్యాత్మిక భావన కలుగుతుందని భక్తి కార్యక్రమం లో ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు పిల్లలను వారికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చూయించాలని ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించి ప్రతి పిల్లలకు కుంకుమ పెట్టుకునేలా అలవాటు చేయాలని ఇది మన కర్తవ్యం అని సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు,గౌతమ్ రావు, మంచాల రవీందర్ లక్ష్మ, నరసయ్య రామారావు శ్రీనివాస్, గంగాధర్, భక్తులు మహిళామణులు పాల్గొన్నారు.

# వేంపేట్ సర్పంచ్ కార్యదర్శి కి ఘన సన్మానం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 07: వేంపేట్ గ్రామానికి నూతన సర్పంచ్ గా ఎన్నికైన గోరుమంతుల ప్రవీణ్ కుమా రూను నూతనంగా గ్రామానికి బదిలీపై వచ్చి విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు లను పల్లె ధవాఖాన డాక్టర్ నాగార్జున, ANM బత్తుల సువర్ణ ,ANM రాజేశ్వరి,సూపరవైజర్ అచ్యుత్ రావు ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో వార్డు మెంబర్స్ శ్రీరాముల పద్మ, గోరుమంతుల రఘు, ఆశావర్కర్లు పద్మ,లక్ష్మ, దీప,సంజీవ అంగన్వాడీటీచర్లు జయ,రాజేశ్వరి,గంగజల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాఠశాల,కళాశాల పిల్లలతో మాట్లాడిన ఎమ్మెల్యే.





మెట్పల్లి రూరల్ అమృత్ తెలంగాణ జనవరి 07: మెట్ పల్లి మండలం బండలింగాపూర్, రాజేశ్వర్ రావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్స్ ను మెట్పల్లి లోని అరోర జూనియర్ కళాశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రానున్న రెండు మూడు నెలల్లో పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి, పూర్తిగా చదువుపై దృష్టి సారించాలని సూచించారు భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమేనని, చైనా, అమెరికా వంటి దేశాలు విద్యాఉసాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు.అలాంటి దేశాలతో పోటీ పడాలంటే మన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని పిలుపునిచ్చారు.కులం, మతం అనే తేడాలు లేకుండా అందరూ సమానమేనని, సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడమే నిజమైన విజయం అని తెలిపారు. ఇటీవల గ్రామాల్లో జరిగిన ఎన్నికలు కులం ఆధారంగా ఓటింగ్ జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇకపై అలా కాకుండా భవిష్యత్ లో మంచి వ్యక్తిత్వం, సేవాభావం ఉన్నవారిని చూసి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు నేటి విద్యార్థులు నిజంగా స్వర్ణయుగంలో ఉన్నారని, తమ చదువుకునే రోజుల్లో కరెంట్ వంటి మౌలిక వసతులు కూడా లేవని గుర్తు చేశారు ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు హితవు పలికారు రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపే ఉద్దేశంతో ఈ రోజు ప్రత్యేకంగా కళాశాలను పాఠశాలలను సందర్శించడం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!



నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ– ఊర్వశి– మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com